# ద్రౌపది(పద్య ఖండిక)

---

### *జన్మ విశేషం*

ఉ||
కోపముత్రోడ హస్తినను కూల్చగ యాగముజేసినాడటన్
పాపము పండి నాసుతుల పాదముబట్టును భీష్మ ద్రోణులే
స్థాపన జేసెదన్ ద్రుపద జాగృతరాజ్యము యంటు మంత్రముల్
తప్పుగ జెప్పెనో ? సుమతి దారిక ద్రౌపది పుట్టె వానికిన్

### *స్వయంవరం*

ఉ||
వచ్చిరి ప్రాగ్దిశాగ్రులిటు ప్రజ్ఞలమంటు, యవాచి వీరులే
కచ్చిత సిద్ధిపొందుమనగా గనుముత్తర రాచశక్తులన్
రెచ్చను ప్రాంగణంబుననె, రీఢక జూపని పశ్చిమాద్రులం
మెచ్చను మమ్ముల మనిన, విప్రుని ద్రౌపది జూచె మక్కువై

### *కుంతీ ఆశీర్వచనం*

కం||
పొందకు ధీరుని శూరుని
పొందితి  నేయైదుగురిని పుణ్యులు మెచ్చన్
అందరు కానల బట్టిరె
పొందుము అదృష్టవంతు పుత్రుని యొకనిన్

### *వస్త్రాపహరణం*

చ||
విభువులు సస్య శ్యామల నవేతరభారత ధాత్రికిన్ మహా
ప్రభువులు రాజసూయమున రాజుల గెల్చిన ధర్మకర్మ వ
ల్లభులు సుశస్త్ర భాసితకలాపులు వోడిరటయ్య జూదమున్
సభమున పాండుపుత్రులు విచారముసేయక, జూడు మాధవా

ఉ||
ధృత్వము నేలపై చదియతాళక నాపెడి శక్తియేదికన్
ప్రేత్వుడు కంధరంబులను బిద్ధముజేసిన హేతువేది శ్రీ
తత్వములన్ని జెప్పెటి పర ధామము కేగెటి మార్గమేది యా

సత్వము ధర్మమే వనిత శాకిట యైనది లాగబోకురా

కం||
అక్కరకురాదె క్షాత్రము
చిక్కితి కౌరవసభమున చీరను లాగన్
దెక్కెవ్వరునాకు ఇచటన్
నిక్కముగ యనుజనుగాచు నీవే కృష్ణా

కం||
పట్టగలేను కుమతినరి
కట్టగ లేను చెరబట్ట గదిలిన వానిన్
గొట్టగ లేను, మురారీ
చట్టము దప్పిన సభమున సాయము రారా !

***కృష్ణ రాయబారం***

సీ||
విప్రవేషములేసి వీదులెక్కినవాడు
మాసాక్యమడిగిన బందువెవరు
కురుసభలోవారు నా కురులగుంజినవాడు
పెద్దలందరుజూసె పెక్కు మనక
రాక్షసుడుభుజింప రంకెలేసినవాడు
మరుదులెవరువచ్చె మమ్ము గావ
సైంధవుడే నన్ను చరచవచ్చినవాడు
అడిగలేదే వాని యత్త మామ
తే.గీ||
అగ్నిసంభవి ద్రౌపది యడగ బోదు
సంధి కురురాజ్యము మాది సగము జేయ
తగదు కౌరవుల్ జచ్చుట తధ్యమనెడి
మాటలనుజెప్పు మాధవా వారికచట !

కం||
మరువకు జరిగిన మోసము
మరువకు నాపతులుపడ్డ యవమానంబుల్
మరువకు లాగిన వలిపము
మరువకు కౌరవ గురువుల మౌనము కృష్ణా

***అశ్వత్థామ ఘాతుకం***

చ||
సకలసుశాస్త్రములన్నియు విచారము జేసిన జ్ఞానమేమి నే
ర్చె?కులప్రకాశ ధన్వపరిపాటిక కుంభజు డేమి నేర్చె? నీ
వికట ప్రగండ వీచికల పేరిమ బోయినవోటమేమి నే
ర్చె? కినుకతోడ పిల్లలను రేయినజంప కృపాత్మ ధర్మమే?

------------------------
శ్రీ రామ జయం
రామపాదాంకితుడు
శఠగోపన్ శ్రీవాత్సవ శేషం